

కంప్యూటర్, కుట్టు కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి – రాజమహేంద్రవరం

లాలాచెరువులోని స్వర్ణాంధ్ర సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కంప్యూటర్, మగ్గం, టైలరింగ్ కోర్సుల్లో ఉచిత శిక్షణ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్వర్ణాంధ్ర సేవా సంస్థ నిర్వాహకులు డాక్టర్ గుబ్బల రాంబాబు తెలిపారు. కంప్యూటర్ కోర్సుల్లో చేరేవారు ఇంటర్ ఉత్తీర్ణత పొంది ఉండాలన్నారు. ఇతర కోర్సుల్లో చేరేవారు కనీసం పదవ తరగతి లేదా చదవగలిగే వారికి అవకాశం ఉంటుందన్నారు. జూన్ 15 నుంచి శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు. 45 రోజులపాటు జరిగే ఈ ఉచిత శిక్షణలో మెటీరియల్, మధ్యాహ్న భోజనం ఉచితంగా అందిస్తామన్నారు. శిక్షణ అనంతరం ఉత్తీర్ణత పత్రాలను అందిస్తామని రాంబాబు తెలిపారు. కంప్యూటర్ కోర్సుల్లో చేరేవారు 8125686494, టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సుల్లో చేరేవారు 9849847489 నెంబర్లలో సంప్రదించాలన్నారు. లేదా లాలాచెరువులోని స్వర్ణాంధ్ర వద్ధాశ్రమానికి రావాలని తెలిపారు.

పెళ్లిళ్లపై.. ధరల మోత

గతేడాది కంటే రెట్టింపైన ఖర్చులు
బెంబేలెత్తుతున్న పేద, మధ్యతరగతి ప్రజలు

ప్రజాశక్తి– రాజమహేంద్రవరం ప్రతినిధి

పెళ్లిపై ధరల మోత మోగుతోంది. పెళ్లి సీజన్ కావడంతో వివాహ సామగ్రికి ఒక్కసారిగా డిమాండ్ పెరిగింది. ప్రతి కుటుంబంలో తమ కుటుంబంలో జరగబోయే వివాహాన్ని మధురజ్ఞాపకంగా భావించటం పరిపాటి. ఉన్నంతలో అంగరంగ వైభవంగా చేయాలని ఆరాటపడతారు. కాగా.. ప్రస్తుతం పెళ్లికు ధరల సెగ తగులుతుండడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. నిత్యావసరాల వస్తువుల నుంచి, కల్యాణ మండపాలు, బ్యాండు మేళాలు, డెకరేషన్ సామగ్రి.. ఇలా అన్నింటా ధరలు రెట్టింపుయ్యాయి. అంచనాలకు మించి ఖర్చులు పెరిగిపోవడంతో నిర్వాహకులు సతమతమవుతున్నారు.

ప్రస్తుతం ప్రారంభమైన పెళ్లిళ్ల సీజన్ వచ్చేనెల 21 వరకు కొనసాగనుంది. జిల్లాలో ఈ నెలన్నర వ్యవధిలో సుమారు 10వేల వివాహాలు జరుగనున్నట్లు అంచనా. ఉమ్మడి జిల్లాలో సుమారు 600లకు పైగా కళ్యాణ మండపాలు ఉన్నాయి. సామర్థ్యం సౌకర్యాల ఆధారంగా ఒక్కో కళ్యాణ మంటపానికి రోజుకు రూ.50వేలు నుంచి రూ.2లక్షలు వరకు అద్దెలు వసూలు చేస్తున్నారు. తమ దగ్గరే భోజనాలు, టిఫిన్, పూల అలంకరణ తదితరాలు తీసుకోవాలని షరతులు సైతం విధిస్తున్నారు. పెళ్లి ఖర్చుల్లో సుమారు 20శాతం మండపాల అద్దెలకు చెల్లించక తప్పడంలేదు.

దుస్తులు, ఇతర కానుకలపై ధరాభారం

పెండ్లికుమార్తె, కుమారులతో సహ తల్లిదండ్రులు, ఇతర కుటుంబసభ్యులు సైతం దుస్తుల నిమిత్తం పెద్ద మొత్తంలో ఖర్చుకు సిద్ధమవుతున్నారు. బంధువులకు కానుకలగా దుస్తులు అందజేస్తున్నారు. కొంతకాలంగా వస్త్రాలపై జిఎస్‌టి కూడా విధిస్తుండటంతో ధరలు మరికాస్త పెరిగిపోయాయి. వివాహాలలో కేవలం వస్త్రాలకే కనీసం రూ.2 లక్షల నుంచి రూ.4 లక్షల వరకు ఖర్చవుతోంది. వివాహ సమయంలో బంగారు ఆభరణాలు, వెండి సామగ్రి తీసుకోవడం ఆనవాయితీ. సామాన్య మధ్యతరగతి ఇళ్లలోనే వీటన్నింటి ఖర్చు గతంలో సుమారుగా రూ.మూడు లక్షలు ఉండేది. ఇప్పుడు రూ.ఆరేడు లక్షలు దాటిపోతోంది. బంగారం తులం ధర రూ.60వేలు దాటిపోవటంతో ఖర్చు రెట్టింపు అయ్యింది. జిల్లాలో సుమారు 450 బంగారు దుకాణాలున్నాయి. వీటన్నింటిలోనూ రూ.కోట్లలో అమ్మకాలు సాగుతున్నాయి.

నింగిని తాకుతున్న నిత్యావసరాలు

పప్పు దినుసులు, ఇతర నిత్యావసరాల ధరల పెరుగుదలతోపెళ్లి నిర్వాహకులు బెంబేలెత్తి పోతున్నారు. వంటనూనెల ధరలు స్వల్పంగా తగ్గినప్పటికీ ఇతర సరుకుల ధరలు అధికమవటం ఆందోళన కలిగిస్తోంది. గతంలో రూ.1,800 ఉండే వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధర రూ.2,400 చేరిన విషయం విదితమే. టమాట, కూరగాయలు, కిరాణా సామగ్రి ధరలు అధికంగా ఉన్నాయి. అలాగే బంధువులు, స్నేహితులకు రవాణా సదుపాయాల కల్పించడంలో చాలా ఖర్చు అవుతోంది. పెట్రోల్ డీజిల్ ధరలు, వాహనాల వార్షిక పన్నులు పెరగటంతో కార్లు, బస్సుల అద్దెలు 25 శాతం వరకూ పెరిగాయి. దీంతో ప్రయాణ ఖర్చులకు సుమారు రూ.50వేలు వరకు ఖర్చవుతోంది. పూల ఖర్చులు ఆదే బాటలో ఉన్నాయి. పెళ్లిళ్ల సీజన్ కావటంతో ప్రస్తుతం మార్కెట్లో కిలో మల్లెలు రూ.500వరకు పలుకుతున్నాయి. కనకాంబరాలు రూ.600 పైమాటే. వేదిక పూల అలంకరణ నిమిత్తం రూ.లక్షకు పైగా ఖర్చు చేయాల్సిన పరిస్థితి. కుటుంబసభ్యుల అవసరాల నిమిత్తం తక్కువలో తక్కువగా రూ.30వేలు అయినా ఖర్చు చేయాల్సి వస్తోందని తెలుస్తోంది. మొత్తం మీద తాజా పరిస్థితులలో పెళ్లి ఖర్చులు ధరల పెరుగుదల మధ్యతరగతివారికి, పేదలకు ఇబ్బందిగా మారింది. ఆడంబరాల సంగతి ఎలా ఉన్నా సాధారణ ఖర్చులే తడిసిపమోపడవుతున్నాయని వధూ, వరుల తల్లిదండ్రులు వాపోతున్నారు.



కళ్యాణ మండపాలకు డిమాండ్

ఈ నెలలో మొదటి వారంలో మా అబ్బాయికి వివాహం చేశాం. కల్యాణ మండపానికి అద్దె రూ.80వేలు చెల్లించాను. డెకరేషన్, ఏసీ ఖర్చులు ఇక సరేసరి. మొత్తం మీద రూ.2 లక్షలపైన మాటే. 20 సంవత్సరాలుగా వ్యాపార రంగంలో ఉన్నాను. మా ఇంట్లో జరిగిన మొదటి శుభకార్యం కావడంతో బంధువులు, స్నేహితులు అందరినీ ఆహ్వానించాము. భోజనాలు, కానుకలు ఇతరాత్ర ఖర్చులు కలిపితే మొత్తం రూ.15 లక్షల వరకూ వెచ్చించాల్సి వచ్చింది.

- కె.రాము, ఆర్యాపురం, రాజమహేంద్రవరం

ఆర్భాటం లేకున్నా రూ.5లక్షలు అయ్యింది

ఇటీవల కుమార్తె వివాహం జరిపించాను. చిరువ్యాపారినే మాది జీవనోపాధి. వరుడు సమీప బంధువే, ఇరు కుటుంబాలు తక్కువ ఖర్చులో పెళ్లి చేయాలని నిశ్చయించుకున్నాము. ఎటువంటి ఆర్భాటాలకు పోకుండా కొద్దిమంది బంధువులు, స్నేహితులతో నిరాడంబరంగా వివాహం జరిపించాను. దుస్తులు, భోజనాలు, ఇతర ప్రయాణ ఖర్చులు వెరసి సుమారు రూ.5లక్షల వరకూ ఖర్చు అయింది. ప్రస్తుతం అన్ని ధరలూ పెరగటమే కారణం.

- కె. శ్యామ్ సీతంపేట రాజమహేంద్రవరం

జెవికె కిట్ల పంపిణీకి చర్యలు

ప్రజాశక్తి – రాజమహేంద్రవరం

పాఠశాలలు పున్ణప్రారంభం కానున్న దష్ట్యా జెవికె కిట్లు ఆయా పాఠశాలలకు చేరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కె.మాధవీలత, జెసి ఎన్.తేజ్ భరత్ అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 990 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 1,21,730 మంది విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లు అందించనున్నామన్నారు. 712 ప్రాథమిక పాఠశాలు, 82 అప్పర్ ప్రైమరీ పాఠశాలు, 201 ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న 59,370 బాలురకు, 62,360 బాలికలకు జెవికె కిట్లు పంపిణీకి సిద్ధంగా ఉన్నామని కలెక్టర్ తెలిపారు. కిట్‌లో ఒక జత యూనిఫారం, బూట్లు, సాక్స్‌లతో పాటు నోట్‌బుక్‌లు, వర్క్‌బుక్‌లు, ఒక నిఘంటువు, ఒక బెల్ట్, ఒక బ్యాగ్ అందిస్తారన్నారు. జిల్లాలో విద్యార్థులకు అందచేస్తున్న జెవికె కిట్ల కోసం సుమారు రూ.30 కోట్లకు పైగా నిధులు ప్రభుత్వం చెల్లించిందన్నారు.

సోమవారం పాఠశాలలు ప్రారంభం అవుతున్న దృష్ట్యా అన్ని మండల ప్రత్యేక అధికారులు, మండల అభివద్ధి అధికారులు, తహశీల్దార్లు మండలాల్లోని పాఠశాలలను సందర్శించాలని ఇప్పటికే కలెక్టర్ ఆదేశాలిచ్చారని జెసి ఎన్.తేజ్‌భరత్ తెలిపారు. ఆయా పాఠశాలలు సందర్శనలో జెవికె స్టాక్ లభ్యత, తరగతి గదుల సంసిద్ధత, ఇతర మౌలిక సదుపాయాలపై నివేదిక అందించారన్నారు.

డిఇఒ ఎస్.అబ్రహాం మాట్లాడుతూ మండల స్థాయి స్టాక్ పాయింట్ నుంచి ఆయా స్కూల్స్‌కు జెవికె కిట్లను తరలించే ఏర్పాట్లును ఎంఇఒలకు అప్పగించామన్నారు. నాణ్యత ప్రమాణాలతో కూడిన కిట్స్ ఇచ్చేలా చర్యలు తీసుకున్నామనానరు. తొలిరోజే జెవికె కిట్లు పంపిణీ చేసేలా హెచఎంలకు ఆదేశాలిచ్చామన్నారు.

వైసిపి జిల్లా కార్యాలయానికి శంకుస్థాపన

ప్రజాశక్తి – రాజమహేంద్రవరం

నగరంలోని ఆర్ట్స్ కళాశాల సమీపంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద నిర్మించనున్న వైసిపి జిల్లా కార్యాలయానికి ఎంఎల్ఎ జక్కంపూడి రాజా ఆధ్వర్యంలో మంత్రి తానేటి వనిత, ఎంపీ మార్గాని భరత్ శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా హోం మంత్రి తానేటి వనిత మాట్లాడారు. ప్రతి పార్టీకి జిల్లా కార్యాలయం ఎంతో ముఖ్యమన్నారు. పార్టీ అధ్యక్షులు జక్కంపూడి రాజా ఆధ్వర్యంలో కార్యాలయ నిర్మాణ పనులకు శంకుస్థాపన జరగడం సంతోషకరమన్నారు. ముఖ్యమంత్రి జగన్ పాలనను ప్రజలంతా స్వాగతిస్తున్నారని తెలిపారు. నూతన జిల్లాల ఏర్పాటుతో ప్రజలకు సుపరిపాలనను చేరువ చేశారన్నారు. ఈ నాలుగేళ్ల పాలనలో విద్య, వైద్య, వ్యవసాయ రంగాల్లో అనేక సంస్కరణలు తీసుకొచ్చారని కొనియాడారు. అనంతరం ఎంపీ మీడియాతో మాట్లాడారు. ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులందరికీ పార్టీ కార్యాలయం సొంతిల్లు వంటిదన్నారు. రాష్ట్రంలో సిఎం జగన్ నేతృత్వంలో వైసిపి ప్రభుత్వం ప్రజలకు సమర్థవంతమైన పాలనను అందిస్తుందన్నారు. ఆరు నెలల కాలంలో భవన ప్రారంభోత్సవం కూడా జిల్లా పార్టీ అధ్యక్షుడు జక్కంపూడి రాజా ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నిడదవోలు ఎంఎల్ఎ జి.శ్రీనివాసనాయుడు, జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు, జడ్‌పి చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్, వైసిపి రాజమండ్రి రూరల్ కో–ఆర్డినేటర్ చందన నాగేశ్వర్, వైసిపి నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న మంత్రి వనిత



శ్రీనివాసు కుటుంబానికి మంత్రి వనిత పరామర్శ


కొవ్వూరు రూరల్ : కొవ్వూరు మండలం మద్దూరుకు చెందిన మురిమి శ్రీనివాసు కుటుంబ సభ్యులను హోం మంత్రి తానేటి వనిత శనివారం పరామర్శించారు. మద్దూరు పాతపేటకు చెందిన మురిమి నందారాం కుమారుడు శ్రీనివాసు(39) ఇటీవల గుండెపోటుతో ఆకస్మిక మరణం పొందిన విషయం విదితమే. ఈ మేరకు ఆ కుటుంబాన్ని మంత్రి పరామర్శించారు. శ్రీనివాసు మృతి పార్టీకి తీరని లోటు అన్నారు. శ్రీనివాసు కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని మంత్రి భరోసానిచ్చారు. ఆమె వెంట తోట నారాయణరావు, వైసిపి నాయకులు ఉన్నారు.

పోలీసుల తనిఖీలు

ప్రజాశక్తి – తాళ్లపూడి

పోలవరం ప్రాజెక్టు సందర్శనకు టిడిపి నేతలు పయనమవుతున్నారనే సమాచారం మండలంలో పోలీసులు తనిఖీలు చేపట్టారు. కొవ్వూరు రూరల్ సిఐ రమణ ఆధ్వర్యంలో ప్రక్కిలంక గ్రామం వద్ద శనివారం పోలీస్ పికెట్ ఏర్పాటు చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తనిఖీలు చేపట్టామని తెలిపారు. చాగల్లు ఎస్ఐ, తాళ్లపూడి ఎఎస్ఐ ప్రసాద్ పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



మరో సలహాదారు నియామకం

ది బెస్ట్ సిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యం

ఎంపీ మార్గాని భరత్‌రామ్

ప్రజాశక్తి – రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం నగరాన్ని ది బెస్ట్ సిటీగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఎంపీ మార్గాని భరత్‌రామ్ అన్నారు. శనివారం నగరంలోని 37, 40, 41, 42 వార్డుల్లో రహదారుల అభివద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. దీనికి సంబంధించిన శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. నగరంలోని అన్ని వార్డుల్లో రహదారులు, డ్రెయినేజీలు, వీధిలైట్లు తదితర ఎలక్ట్రిక్ సమస్యలు పరిష్కరించేందుకు సమగ్ర చర్యలు చేపడుతున్నామని తెలిపారు. డిసెంబరు నెలాఖరు నాటికి వార్డులన్నింటినీ సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ఇప్పటికే రాజమండ్రి నగరంలో ప్రధాన రహదారులు, ప్రధాన డ్రెయినేజీలు, జంక్షన్లు, పార్కులు.. ఇలా అన్నింటినీ అభివృద్ధి చేశామని తెలిపారు. ఈ సంవత్సరాంతానికి నగరంలోని అన్ని వార్డులను కూడా సంపూర్ణంగా అభివద్ధి చేస్తామని తెలిపారు. అనంతరం మార్కెట్ యార్డును సందర్శించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి, మార్గాని సురేష్, సంకిస భవానీప్రియ, టికె.విశ్వేశ్వరరెడ్డి, కాంట్రాక్టర్ చింతా వీర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కెఎస్‌బి ఆధ్వర్యంలో బహుమతుల ప్రదానం

ప్రజాశక్తి – రాజమహేంద్రవరం

స్థానిక రాజమహేంద్రవరం సీతంపేట గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరం చివరి రోజున కెఎస్‌బి ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. స్థానిక గ్రేడ్–1 గ్రంథాలయం అధికారిని సుగుణకుమారి చేతుల మీదుగా, ట్రస్ట్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ కన్నూరి సతీష్‌బాబు అందించారు. సుగుణకు మారి మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారా చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డ్రాయింగ్ మాస్టర్ ఇజ్జిన రాజ్‌కుమార్, గ్రంథాల యం సిబ్బంది డి.రాజు, వీరలింగం, దుర్గ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. డి.రాజు మాట్లాడుతూ ఉపాధ్యాయులు, వారి ట్రస్ట్ అందిస్తున్న సేవలను విద్యార్థులు ఉపయోగించు కోవాలన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

ప్రజాశక్తి – గోపాలపురం

సాంఘిక సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కార్మికులు కోరుతున్నారు. శనివారం వారు విలేకర్లతో మాట్లాడారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేయడం అభినందనీయమన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులకు సమానంగా పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ కార్మికులనూ పర్మినెంట్ చేయాలని కోరారు. సమాన పనికి సమాన వేతనం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.రాజేష్, ఎం.వెంకటేష్, జి.రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

తాళ్లపూడిలో అన్నదానం

తాళ్లపూడి : తాళ్లపూడి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం వద్ద ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శనివారం అన్నదానం నిర్వహించారు. వాసవి మాతకు 108 కలశాలతో అభిషేకాలు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం యువజన సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవాలలో బయ్యన వంశీకులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

పాఠశాలలను సిద్ధం చేయాలి

ప్రజాశక్తి – గోపాలపురం

పాఠశాలలు పున:ప్రారంభ సమయానికి సర్వం సిద్ధం చేయాలని తహశీల్దార్ బి.రవీంద్రనాథ్ హెచ్‌ఎంలను ఆదేశించారు. జగన్నాథపురం మండల పరిషత్ పాఠశాలలో జగనన్న విద్యా కానుక కిట్లను ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల ప్రారంభం రోజునే విద్యార్థులకు కిట్లను అందజేసేందుకు ప్రతి పాఠశాలలో చర్యలు తీసుకోవాలన్నారు. గోరుముద్ద సరుకులపై ఆరా తీశారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, సిఆర్‌పి కొయ్య నాగరాజు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గీత కార్మికుడు మృతి


ప్రజాశక్తి– చాగల్లు

చాగల్లు మండలం చిక్కాలలో విద్యుదాఘాతానికి గురై గీత కార్మికుడు మృతి చెందాడు. ఈ ఘటన శనివారం చోటుచేసుకుంది. ఎస్ఐ సిహెచ్‌వి.రమేష్ తెలిపిన వివరాల మేరకు నిడదవోలు మండలం గోపవరం గ్రామానికి చెందిన మారిశెట్టి వీరభద్రరావు(47) శనివారం కల్లు సేకరణకు వెళ్లాడు. తాటిచెట్టు ఎక్కుతుండగా విద్యుత్ వైర్లకు తగలడంతో విద్యుదాఘాతానికి గురై చెట్టుపై నుంచి కిందపడిపోయారు. అక్కడికక్కడే మృతి చెందాడు. చిక్కాల విఆర్‌ఒ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

ఘనంగా దాసరి రమేష్ పుట్టిన రోజు

ప్రజాశక్తి –గోకవరం

గోకవరం మండల సచివాలయాల కన్వీనర్ దాసర రమేష్ పుట్టిన రోజును శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోకవరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు, దుప్పట్లను అందించారు. పలు శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు ఆయనకు పుష్పగుచ్చాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర కార్యదర్శి వరసాల ప్రసాద్, పట్టణ కన్వీనర్ చింతల అనిల్‌కుమార్, కోళ్ల వీరస్వామి డిగ్రీ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



రోగులకు రొట్టెలు దుప్పట్ల పంపిణీ చేస్తున్న రమేష్

దుళ్లలో కచ్చా డ్రెయిన్ నిర్మాణం

ప్రజాశక్తి– కడియం

మండలంలోని దుళ్ల వినాయక కాలనీలో కచ్చా డ్రెయిన్ నిర్మాణానికి చర్యలు చేపట్టారు. పల్లపు ప్రాంతమైన వినాయక కాలనీలో డ్రెయిన్ లేక మురుగు నీరు ఎక్కడికక్కడ నిలిచిపోతోంది. దీని వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై కాలనీ ప్రజలు వినతి మేరకు స్పందించిన సర్పంచ్ కొండపల్లి పట్టియ్య, కార్యదర్శి బి.సరోజారాణి సుమారు 100 మీటర్లు కచ్చా డ్రెయిన్ నిర్మాణానికి చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తోకల శ్రీనివాస్, ఎంపిటిసి సభ్యులు పుచ్చల బసవ శంకరం, తాతపూడి బాబి, గోరు శ్రీను, తదితరులున్నారు.

ఆటో కార్మికుల మానవత్వం

ప్రజాశక్తి – రాజమహేంద్రవరం

తోటి ఆటో కార్మికుడు గుండె పోటుతో మరణించడంతో సహచర ఆటో కార్మికులు మృతుని కుటుంబానికి అండగా నిలిచి మానవత్వాన్ని చాటారు. శనివారం స్థానిక విఎల్.పురం మార్గాని ఎస్టేట్స్ ప్రాంగణంలోని ఎంపీ కార్యాలయంలో ఎంపీ మార్గాని భరత్ రామ్ చేతుల మీదుగా రూ.60 వేలను మతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. కోటిపల్లి బస్టాండు వద్దగల జయ దుర్గాభవానీ మదర్ థెరీసా ఆటో స్టాండ్‌కు చెందిన వెంకటరమణ గుండె పోటుతో మరణించాడు. మతునికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. మతునికి యూనియన్‌లో ఉన్న సభ్యత్వాన్ని మరొకరు పాడుకున్నారు. అలా వచ్చిన సొమ్మును మృతుడు వెంకటరమణ భార్యకు ఎంపీ ద్వారా అందించారు. ఈ సందర్భంగా ఎంపీ భరత్ మాట్లాడుతూ నగరంలోని అన్ని ఆటో యూనియన్స్ ఒకటిగా రిజిస్టర్ అవ్వాలన్నారు. ఇఎస్ఐ నెలకు రూ.400లు చొప్పున చెల్లిస్తే కుటుంబానికి భరోసా ఉంటుందన్నారు. అనుకోని దురదష్టకర సంఘటన జరిగితే రూ.10 లక్షలు బీమా వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌వి.శ్రీనివాస్, దాసరి ప్రసాద్, కె.సూర్య, వైవి.కుమార్, పి.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు ఒఆర్‌ఎస్ ప్యాకెట్ల పంపిణీ

ప్రజాశక్తి– గోకవరం

గోకవరం సంజీవయ్య నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ కార్యకర్త బేబి ఆధ్వర్యంలో అతి సార నియంత్రణ పక్ష వొత్సవాలు లో భాగంగా పిల్లలకు జింకు కార్నర్ ఏర్పాటు చేసి ఒఆర్‌ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌హెచ్‌పి మౌనిక మాట్లాడారు. అతిసార ప్రబలకుండా ఒఆర్‌ఎస్ చక్కని ఔషధంగా పనిచేస్తుందన్నారు. ఒక ఒఆర్‌ఎస్ ప్యాకెట్‌ను ఒక లీటర్ తాగునీటిలో కలిపి కలపాలన్నారు. రెండు నెలల నుంచి రెండేళ్ల పిల్లలకు పావు కప్పు నుంచి అరకప్పు వరకు 2 ఏళ్ల నుంచి ఐదేళ్ల వయసుగల వారికి అరకప్పు నుంచి కప్పు వరకూ ఈ ద్రావణాన్ని తాగించాలన్నారు. వీటితోపాటు చెంచా తాగునీరు లేదా తల్లిపాలతో ఒక జింక్ మాత్రను కలిపి 14 రోజులు పాటు ఇస్తే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు కార్యక్రమంలో ఎఎన్‌ఎం బేబి, పవన్, ఆశాలు పాల్గొన్నారు.

పాఠశాలల ప్రారంభానికి ఏర్పాట్లు

ప్రజాశక్తి– కడియం

పాఠశాలల పున:ప్రారంభానికి అన్ని ఏర్పాట్లూ చేయాలని ఎంఇఒ వి.లజపతిరాయ్ హెచ్‌ఎంలను ఒక ప్రకటనలో కోరారు. విద్యార్థులకు రాగిపిండి, బెల్లం చిక్కీలు, కోడిగుడ్లు, ఫోర్టిఫైడ్ రైస్ సిద్ధంగా ఉంచాలన్నారు. పాఠశాలలను శుభ్రం చేయించి, వంట వారిని అప్రమత్తం చేయాలన్నారు. గ్యాస్, వంట సామాన్లు సిద్ధం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా జగనన్న విద్యా కానుక కిట్లను మొదటి రోజే విద్యార్థులకు అందించాలన్నారు. ఈ మేరకు పేరెంట్స్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. జెవికె కిట్లు పంపిణీలో స్థానిక ప్రజాప్రతినిధులను, గ్రామ, మండల, జిల్లా ప్రముఖులను ఆహ్వానించాలన్నారు.

ఘనంగా బాలకృష్ణ పుట్టినరోజు

ప్రజాశక్తి – రాజమహేంద్రవరం

టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ కార్యాలయంలో శనివారం హిందూపురం ఎంఎల్ఎ, యువరత్న నందమూరి బాలకృష్ణ పుట్టిన రోజును ఘనంగా నిర్వహించారు. తొలుత ఎన్‌టిఆర్ విగ్రహానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, నందమూరి వంశాభిమానుల సంఘం అధ్యక్షులు గొర్రెల రమణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పుట్టినరోజు కేక్‌ను కట్ చేశారు. వారు మాట్లాడుతూ బాలకష్ణ హీరోగానే కాకుండా సంఘ సేవాతత్పరుడిగా ఎంతో పేరు సంపాదించారన్నారు. తన తల్లి పేరిట బసవ తారకం క్యాన్సర్ ఆసుపత్రి ఏర్పాటు చేసి ఎంతోమంది నిరుపేదలకు ఉచిత వైద్యం అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలకష్ణ అభిమానులు ఎం.శ్రీనివాస్, కెవి.శ్రీనివాస్, వి.రంగ, భీమరాజు, నవీన్ చౌదరి, కవులూరి వెంకట్రావు, సింహాద్రి కోటిలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

34వ రోజుకు వేసవి విజ్ఞాన శిబిరం

ప్రజాశక్తి – పెరవలి

పెరవలి గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరం సోమవారం నాటికి 34వ రోజుకు చేరింది. దీన్ని జిల్లా గ్రంథాలయ కార్యదర్శి ఎం.శేఖర్‌బాబు తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ పుస్తకాలు చదవడం ద్వారా విజ్ఞానాన్ని సంపాదించుకోవచ్చని విద్యార్థులకు సూచించారు. పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. రిసోర్స్ పర్సన్ ఎ.దుర్గభవాని నీతి కథలు చదివించి, పుస్తక సమీక్ష చేయించారు. సిర్ర సంగీత్‌కుమార్ ప్రస్తుతం జనరేషన్ వాడుతున్నటు వంటి లాప్టాప్ ద్వారా యానిమేషన్స్‌లో భూమి ఆకాశం జంతువులు మొదలగు చిత్రాలను చూపించారు. కె.ప్రసాద్ ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ జిల్లాలు వాటి ప్రత్యేకతల గురించి వివరంగా తెలియజేశారు ఉపాధ్యాయుల కె.వెంకటేశ్వర్లు స్పోకెన్ ఇంగ్లీష్‌లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకులు కె.వెంకటేశ్వరరావు, ఎం.వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

కాకరపర్రులో 'ఫ్యామిలీ ఫిజీషియన్'

ప్రజాశక్తి – పెరవలి

మండలంలోని కానూరు పిహెచ్‌సి పరిధిలోని కాకరపర్రులో శనివారం ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ తేజశ్రీ గ్రామ సచివాలయం వద్దకు వచ్చిన రోగులకు చికిత్స చేశారు. సాధారణ రోగులు 62, గర్భిణులు 35, బిపి పేషెంట్లు 32, షుగర్ పేషెంట్లు 28 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందించారు. బాలింతలు ఇంటి వద్దకు వెళ్లి జాగ్రత్తలు తెలిపి టీకాలపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించారు. పిల్లల ఆహారం గురించి అడిగి తెలుసుకున్నారు. కానూరు పిహెచ్‌సిలో ప్రతి నెలా మూడో శుక్రవారం ఉదయం 9.30 నుంచి 11 గంటల వరకు ప్రత్యేక వైద్య సేవలు అందిస్తామన్నారు. ప్రసూతి స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ మదుల, చెస్ట్ స్పెషలిస్ట్ డాక్టర్ మేరీ వసంతి, ఆర్థోపెటిక్ స్పెషలిస్ట్ డాక్టర్ జితేంద్ర శ్రీపణి అందుబాటులో ఉంటారని తెలిపారు ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఎజె.సంథాని, ఎంఎల్‌హెచ్‌పి లూథియారాణి, హెల్త్ అసిస్టెంట్ వి.రాజశేఖర్ ఎఎన్‌ఎం వివి.భవాని, ఆశాలు, 104 వాహన డిఇఒ కిషోర్ పాల్గొన్నారు

తాళ్లపూడి ఇన్‌ఛార్జి ఎంఇఒగా సత్యనారాయణ

తాళ్లపూడి : తాళ్లపూడి ఇన్‌ఛార్జి ఎఎంఇఒగా వై.సత్యనారాయణ శనివారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఉపాధ్యాయుల బదిలీలలో భాగంగా సత్యనారాయణ రామచంద్రపురం నుంచి వేగేశ్వరపురం ఉన్నత పాఠశాలకు హెచ్‌ఎంగా వచ్చారు. అలాగే ఇన్‌ఛార్జి ఎంఇఒగా బాధ్యతలు స్వీకరించారు. ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు దున్నా దుర్గారావు, నాయకులు నాని, శంకరం, శ్రీనివాస్ ఉపాధ్యాయులు జయబాబు, సుభాషిణి, సంధ్య కార్యాలయ సిబ్బంది ఎంఇఒకు స్వాగతం పలికారు. ఇప్పటి వరకూ ఇక్కడ ఎంఇఒగా బాధ్యతలను నిర్వహించిన వివేకానంద బదిలీపై రామచంద్రపురం వెళ్లారు.

కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాలి

రాజమహేంద్రవరం : కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని మాజీ ఎంఎల్‌సి ఆదిరెడ్డి అప్పారావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో కురిసిన అకాల వర్షాల కారణం దాదాపు 70 నియోజకవర్గాల్లో పంటలకు నష్టం జరిగిందన్నారు. అకాల వర్షాలకు పంట మునిగి నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు రూ. 25 వేల నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాలను సకాలంలో ప్రారంభించలేదన్నారు. గోనె సంచులు అందక రైతాంగం తీవ్రంగా నష్టపోయిందన్నారు. అకాల వర్షాలకు తడిచిన ధాన్యాన్ని నూక, తేమ శాతంతో సంబంధం లేకుండా వెంటనే కొనుగోలు చేసి ప్రభుత్వం నిర్ధేశించిన మద్దతు ధర అందించాలని డిమాండ్ చేశారు. మిల్లర్లు రైతులను ఇబ్బందులు పెట్టకుండా చూడాలన్నారు. 'మా పంట మునిగింది పరిహారం ఇవ్వండి' నినాదంతో టిడిపి ఉద్యమిస్తుందన్నారు.

నేరాలు ఘోరాలు

గోదావరిలో గుర్తుతెలీని మహిళ మృతదేహం

ప్రజాశక్తి-తాళ్లరేవు

మండలంలోని గోవలంక గోదావరిలో గుర్తుతెలియని మహిళ మతదేహం స్వాధీనం చేసుకున్నట్టు కోరంగి ఎస్ఐ శ్రీనివాస్ కుమార్ తెలిపారు. గోవలంక వద్ద గోదావరి నదిలో ఒక గుర్తు తెలియని 30 ఏళ్ల మహిళ మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. మతురాలి కుడి చెయి పై ఒక వైపు శివ అని మరొక వైపు అమ్మ అనే పుట్టుమచ్చలు ఉన్నట్టు పోలీసులు తెలిపారు. ఆమె వివరాలు తెలిసినవారు 9440796558, 08842303533 నెంబర్లలో తెలియజేయాలని కోరంగి ఎస్ఐ శ్రీనివాస్ కుమార్ పేర్కొన్నారు.

ఆవులను తరలిస్తున్న వాహనం సీజ్

ప్రజాశక్తి-ఏలేశ్వరం

మండలంలోని తూర్పు లక్ష్మీపురం రహదారిలో ఆవులను అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని ఏలేశ్వరం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు ఎస్‌హెచ్ఒ మాణిక్యం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఏజెన్సీ ప్రాంతం నుండి ఎటువంటి అనుమతులు లేకుండా, తాళ్లతో బంధించి, నీరు మేత పెట్టకుండా తరలిస్తున్నారన్నారు. పశు సంరక్షణ సంస్థ మేనేజర్ దేవరపు మాణిక్యాలరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఎనిమిది ఆవులను, వాహనాన్ని స్వాధీనం చేసుకుని గోసంరక్షణశాలకు తరలించినట్టు తెలిపారు.

బంగారం, నగదు చోరీ

ప్రజాశక్తి-ఆత్రేయపురం

12 కాసులు బంగారం రూ.4.5 లక్షల నగదు చోరీ జరిగిన సంఘటనపై శనివారంఆ పోలీసులు కేసు నమోదు చేశారు. వారు తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని లొల్ల గ్రామం రజక పేటలో చెందిన ఉచ్చిలి వెంకటేశ్వరరావు ఈనెల 8న ఇంటికి తాళాలు వేసి తన భార్య ఇద్దరు కుమారులతో కలిసి తను మనవరాలు పుట్టినరోజు కు కాపవరం వెళ్లారు ఈ నేపథ్యంలో శనివారం ఇంటి తలుపులు తీసి ఉండడంతో పక్కింటి వారు ఫోన్ చేసి తెలుపుగా హుటా హుటిన ఇంటికి వచ్చారు. వరు చూసేసరికి బీరువా తలుపులు తెరిచి ఉండడంతో అందులో ఉన్న 12 కాసుల బంగారం, రూ.4 లక్షల50 వేలు లేకపోవడంతో పోలీసులకు సమాచారం అందించారు. సిఐ రజిని కుమార్, ఎస్ఐ సిహెచ్.సుధాకర్ తన సిబ్బందితో సంఘటన స్థలానికిచేరుకుని క్లూస్ టీం రప్పించి వేలిముద్ర లు సేకరించారు. దీనిపై బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు సంఘటన స్థలాన్ని కొత్తపేట డిఎస్‌పి కెవి.రమణ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఉద్యోగుల ఆశలపై నీళ్లు..



ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం అవకాశవాద రాజకీయాలతో తమను మభ్య పెడుతోందనే అభిప్రాయం ఉద్యోగుల్లో వ్యక్తమవుతోంది. అధికారంలోకి వచ్చిన మొదటి వారంలోనే కాంట్రిబ్యూషనరీ పెన్షన్ స్కీంను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమల్లో తెస్తామని ఇచ్చిన హామీని రాష్ట్ర ప్రభుత్వం అటకెక్కించిన విషయం విదితమే. నాలుగేళ్లుగా ఉద్యోగులు దశలవారీ ఆందోళనల నేపథ్యంలో కక్షసాధింపు చర్యలకు సైతం పాల్పడింది. తాజాగా జరిపిన చర్చల్లోనూ సిపిఎస్ రద్దుకు అంగీకరించినప్పటికీ దాని స్థానంలో జిపిఎస్ విధానం అమల్లోకి తెస్తామని చెప్పడం ఉద్యోగులను ఆందోళనకు గురిచేస్తోంది. ఈ నిర్ణయాన్ని సైతం కొన్ని ఉద్యోగ సంఘాలు స్వాగతించటంపై ఉద్యోగులలోనూ భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతోంది. మరోవైపు కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని ప్రకటించిన విషయం విదితమే. అయితే 2014 జూన్ 2 నాటికి ఐదేళ్ల సర్వీసు ఉండాలనే నిబంధన అశనిపాతంగా మారింది. ఈ లెక్కన 2009లో వైఎస్ఆర్ ప్రభుత్వంలో కాంట్రాక్టు పద్ధతిన విధుల్లో చేరిన వారు మాత్రమే అర్హులని స్పష్టమవుతోంది. 2009లో సర్వీసులోకి చేరిన అత్యధిక మంది ఉద్యోగులు ప్రస్తుతం 50 ఏళ్ల వయసుకు చేరుకున్నారు. అధికారంలోకి రాగానే చేసినట్లయితే కొంతయినా మేలు జరిగేదని ఆయా వర్గాలు సైతం అభిప్రాయ పడుతున్నాయి. మరో వైపు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను సైతం రెగ్యులరైజ్ చేస్తామనే హామీని ప్రభుత్వం విస్మరించింది. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ప్రజలకు సేవలందించే ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వాలు రాజకీయాలు చేయడంపై విమర్శలకు దారి తీస్తోంది.

వడగాల్పులు.. ఉక్కపోత..

ఎడా పెడా ఛార్జీల మోత మోగిస్తున్న ప్రభుత్వం వినియోగదారులకు విద్యుత్ సరఫరాపై దృష్టి సారించకపోవడంతో ఒకవైపు వడగాల్పులు, ఉక్కపోతతో ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. గడిచిన వారం రోజులుగా సూరీడు నిప్పులు చెరుగుతున్నాడు. 43 డిగ్రీల సెల్సియస్ నుండి 45 డిగ్రీల సెల్సియస్ వరకూ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఉదయం 9 గంటల నుంచే భానుడు తన ప్రతాపం చూపిస్తున్నాడు. దీంతో ఇళ్లలో నుంచి బయటకు రావాలంటేనే ప్రజలు సంశయిస్తున్నారు. మరో వైపు ప్రధాన కూడళ్లు సైతం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకూ వెల వెల బోతున్నాయి. ఇళ్లలో, ఆఫీసుల్లో ఎసిలు, ఫ్రిజ్‌ల వినియోగం ఒక్కసారిగా పెరిగింది. దీంతో విద్యుత్ డిమాండ్ రోజుకు 19 వేల యూనిట్లు నుంచి 21 వేల యూనిట్లకు చేరింది. ఫలితంగా విద్యుత్ అంతరాయాలు పరిపాటిగా మారాయి. తొలుత పల్లెలకే పరిమితమైన విద్యుత్ అంతరాయాలు ప్రస్తుతం పట్టణాలల్లోనూ పరిపాటిగా మారాయి. మరో వారం రోజులు ఎండలు ఇదే విధంగా ఉంటే విద్యుత్ డిమాండ్ తగ్గట్లుగా సరఫరా చేసే అవకాశాలు తక్కువగా కన్పిస్తున్నాయి. ఇప్పటికే విద్యుత్ కోతల ఫలితంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రాబోయే రోజుల్లో సమస్య తీవ్రతరం అయ్యే పరిస్థితులు నెలకొన్నాయి. డిమాండ్‌కు తగ్గట్టు సరఫరా చేసేట్లుగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఉమ్మడి జిల్లాలో వడి వడిగా నాట్లు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రైతుల సమస్యలపై చిత్తశుద్ధి కొరవడిందనే అభిప్రాయం రైతులలో వ్యక్తమవుతోంది. వ్యవసాయ రంగంలో కీలక భూమిక పోషించే జలవనరులను నిల్వచేసుకునేందుకు అవకాశాలు ఉన్నా ఆ దిశగా దృష్టి సారించడంలేదు. నిధులు లేక అనేక ప్రాజెక్టులు నీరసించి పోతున్నాయి. పోలవరం నిధుల కేటాయింపులపై కేంద్రం మొండి చేయి చూపిస్తున్న విషయం విదితమే. మరో వైపు కాటన్ బ్యారేజీ ఎగువన డ్రెడ్జింగ్ పనులకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ లోపించింది. అయితే ముందస్తు పేరుతో జూన్1 నుంచి కాల్వలకు నీరు విడుదల చేసి రైతులు సిద్ధం కావాలంటూ ప్రకటనలు గుప్పించింది. రైతు భరోసా, యంత్ర సేవ పేరుతో రైతు గ్రూపులకు ట్రాక్టర్లు ఇతర ఉపకరణాలు అందజేసి ఆర్భాటంగా ప్రచారానికి పూనుకుంది. రైతులకు శాశ్వత ప్రయోజనాలిచ్చే అంశాలపై దృష్టి సారించకపోవడం చిత్తశుద్ధి లేమికి దర్పణం పడుతోంది. మరో వైపు ఏటా పెరుగుతున్న ఎరువులు, పురుగుల మందుల ధరలకు కళ్లెం వేయడం లేదు. దీంతో సాగు ఖర్చులు పెరిగిపోతున్నాయి. మరో వైపు కౌలు రైతులకు సాయం అందించే పరిస్థితులు లేవు. సాగు ప్రారంభం అవుతున్న ప్రస్తుత తరుణంలో పెట్టుబడులకు నగదు అందజేసి చిత్తశుద్ధి నిలుపుకోవాల్సిన అధికార యంత్రాంగం ఆ దిశగా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. సిసిఆర్‌సి కార్డుల మంజూరులో నిబంధనలు సడలించి అందరికీ అందించేలా చర్యలు తీసుకోవాలని కౌలు రైతులు, రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. గతేడాది ముందస్తు సాగు చేసినప్పటికీ ఆశించిన స్థాయిలో ఫలితాలు రాలేదు. గోదావరి వరదల కారణంగా అనేక పంటలు నేలమట్టం అయ్యాయి. కాల్వల ఆధునీకరణ, పూడికతీతలు లేకపోవటమే ఈ దుస్థితి కారణమని గత అనుభవాలు చెబుతున్నాయి. అయితే ఈ ఏడాది కూడా ఆధునీకరణ పనులు చేపట్టకపోవటం పాలకుల తీరును విమర్శల పాల్జేస్తుంది.

కాకినాడ సెజ్‌లో మల్టీప్రొడక్ట్ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుపై ప్రజాగ్రహం పెల్లుబికింది. ఈ వారంలో అధికార యంత్రాంగం ఏర్పాటు చేసిన అభిప్రాయ సేకరణ రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. తీర ప్రాంతంలో సముద్రంపై ఆధారపడి సుమారు 50 వేల మత్స్యకార కుటుంబాలు ఉన్నాయి. కాలుష్య కారక పరిశ్రమలు రాకతో మత్స్య సంపద పూర్తిగా దెబ్బతింది. మత్స్యకార కుటుంబాలు వేటకోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితుల్లో మరో నూతన పరిశ్రమలకు ఎర్రతివాచీ పర్చడంపై ఆగ్రహం వ్యక్తమవుతోంది. ప్రభుత్వ దుర్మార్గ వైఖరికి దర్పణం పడుతోంది.

ఐక్యపోరాటాలతోనే రాజ్యాంగ పరిరక్షణ

ప్రజాశక్తి - అమలాపురం

మనువాదం, మతోన్మాదం పెచ్చురిల్లుతున్న నేపథ్యంలో దళితులు, మైనార్టీలు, బహుజనుల ఐక్యపోరాటంతో రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని విసికె పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఎంపీ తిరుమావలవన్ పిలుపునిచ్చారు. శనివారం సత్తెమ్మతల్లి లేఅవుట్‌లో ఆయన అధ్యక్షతన స్వయంపాలన సంకల్ప దీక్ష పేరుతో బహిరంగ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మరి కొన్ని నెలల్లోనే ఎన్నికలు రాబోతున్నాయన్నారు. దేశంలోను, రాష్ట్రంలోను రాజకీయ అధికారం చేజిక్కిచ్చుకోనేందుకు ఆధిపత్య కులాల పార్టీలు సన్నద్ధమవుతున్నాయన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి కావాలనుకుంటున్నారన్నారు. తదనంతరం తన కుమారుడు లోకేష్‌కు ఆ పదవిని కట్టబెట్టాలని రాష్ట్రమంతా తిరుగుతున్నాడని తెలిపారు. వైఎస్ఆర్ రెండుసార్లు ముఖ్యమంత్రిగా చేశారు. ఆయన మరణానంతరం కుమారుడు జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా వచ్చారు, ఇప్పుడు మళ్లీ అధికారం కోసం ప్రయత్నాలు చేసుకుంటున్నారు. కాని వేల సంవత్సరాల నుండి అధికారానికి దూరంగా వున్న అణగారిన కులాలు రాజ్యాధికారం కోసం ఎటువంటి ప్రయత్నం చేయకపోవడం విచారకరమన్నారు. ఒక వైపు బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లు అంబేద్కర్ రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నాయన్నారు. అసమానతను సుస్థిరం చేసే సనాతన ధర్మం పునాదిగా మరో రాజ్యాంగాన్ని అమలులోకి తీసుకురావాలని ప్రయత్నిస్తున్నాయన్నారు. పూలే,అంబేద్కర్ అణగారిన ప్రజల కోసం సాధించిన ప్రత్యేక హక్కులను ఒకే చట్టం పేరుతో కాలరాయాలని చూస్తున్నాయన్నారు. రోజురోజుకూ అణగారిన కులాల ప్రజలపై హత్యలు, అత్యాచారాలు పెచ్చుమీరుతున్నాయన్నారు. ప్రభుత్వం దోషులను అరెస్టు చేయడం మానేసి నష్టపరిహారం ఇచ్చి సరిపెడుతున్నాయన్నారు. దళిత ప్రజాప్రతినిధులు సైతం ప్రశ్నించే వీలుండట్లేదన్నారు. మనల్ని మనం పరిపాలించుకునే స్వయం పాలనతోనే వీటికి చెక్ పెట్టగలమన్నారు. తొలుత సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడారు. దళితులు, బహుజనుల హక్కుల రక్షణ కోసం కలిసొచ్చే పార్టీలతో సిపిఎం పోరాడుతుందన్నారు. తమిళనాడులో విసికెతో సిపిఎం, సిపిఐలు కలిసి పనిచేస్తున్నాయన్నారు. బిజెపి అధికారంలోకొచ్చిన తర్వాత దేశంలో దళితులపై దాడులు విపరీతంగా పెరిగాయన్నారు. బిజెపి పెంచి పోషిస్తున్న ఆర్‌ఎస్‌ఎస్, భజరంగ్‌దళ్, విశ్వహిందూ పరిషత్ సంస్థలను దేశంలో నిషేధించాలన్నారు. ఈ కార్యక్రమంలో విసికె పార్టీ రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్, విశ్రాంత రైల్వే ఉద్యోగి భారత భూషణ్, ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె.శ్రీనివాస్, విసికె పార్టీ తెలంగాణ ఇన్‌ఛార్జి జీలుకర శ్రీనివాస్, విశ్రాంత హైకోర్టు న్యాయవాది బాలయోగి, బి.రమణ తదితరులు పాల్గొన్నారు.

యానాం వార్తలు

హోరాహోరీగా క్రికెట్ పోటీలు

ప్రజాశక్తి - యానాం

యానాం డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్(వైడిసిఎ) ఆధ్వర్యంలో క్యాప్ టి-12 సూపర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ -2023 స్థానిక మెట్టకూరు ప్రభుత్వ హైస్కూల్ క్రీడా మైదానంలో శనివారం సెమీఫైనల్స్ హోరాహోరీగా సాగాయి. అగ్ని లయన్స్, కెవిఆర్ జట్లు ఫైనల్స్‌కు చేరుకున్నాయని అసోసియేషన్ అధ్యక్షుడు పంతగడ సుమన్ బాబు తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం ఇరుజట్లు తలపడనున్నాయని తెలిపారు. ముఖ్య అతిథులుగా ఆర్ఎఒ మునిస్వామి, మున్సిపల్ కమిషనర్, ఎస్‌పి, సిఐ, ఎఎస్ఐ పాల్గొని ప్రారంభిస్తారన్నారు.

వికలాంగులకు ఉచితంగా విద్య

స్థానిక బీచ్ రోడ్‌లో ఉన్న ఉమా ఎడ్యుకేషనల్ అండ్ టెక్నికల్ సొసైటీ మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాలలో మానసిక దివ్యాంగులకు ఉచితంగా విద్యను అందిస్తున్నట్లు సెంటర్ కో ఆర్డినేటర్ కె.శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు శనివారం పాఠశాల సిబ్బందితో నియోజకవర్గంలో సర్వే నిర్వహించారు. మానసిక దివ్యాంగులు, ఎదుగుదల లేని వారు, అంగవైకల్యం ఉన్న వారు ఉంటే సమాచారం అందించాలని కోరుతూ గ్రామాల్లో కరపత్రాలను పంచారు.

డ్రెయినేజీల పరిశీలన



యానాం పోలీస్ స్టేషన్ ప్రాంగణంలోని డ్రెయినేజీలను శనివారం ఎంఎల్ఎ గొల్లపల్లి అశోక్ అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రధానంగా స్థానిక పిల్లారాయవీధి రోడ్ నుంచి పోలీసు స్టేషన్ ప్రాంగణంలోని పోలీసు క్వార్టర్స్ వరకూ ఇటీవల డ్రైన్ నిర్మించారు. అయితే డ్రైన్లకు పలు చోట్ల ఏర్పాటు చేసిన మ్యాన్ హోల్స్‌పై ప్లేట్లు ఏర్పాటు చేయాల్సి ఉంది. ఈ ప్లేట్లు లేక డ్రైన్ లో పడిపోయే ప్రమాదం ఉన్న నేపథ్యంలో ఎంఎల్ఎ పరిశీలించారు. ప్రజాపనులశాఖ ఇఇ వీరసెల్వం, జెఇ నాగరాజు, తక్షణమే ప్లేట్లు నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధ్వానంగా ఉన్న ఎస్‌పి ఆఫీసు ప్రక్కన గల డ్రైన్ పరిస్థితిని పరిశీలించారు. ఈ డ్రైన్ నుంచి కాంప్లెక్స్ రోడ్డులోని ప్రధాన కాలవలోకి మురికినీరు వెళ్లే విధంగా పనులు చేపట్టాలని, వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఇఇకి సూచించారు. నీరు నిలిచిపోకుండా పూర్తిస్థాయిలో డ్రైన్ పరిస్థితిని చక్కదిద్దాలన్నారు. సిఐ షణ్ముగం, ఎస్ఐ నూకరాజు, పి.సిద్దార్థ్ కుమార్, చిక్కాల నరసింహమూర్తి ఎంఎల్ఎ వెంట ఉన్నారు.

ఉపాధ్యాయులకు విద్యా ప్రణాళికపై శిక్షణ

నియోజకవర్గ ప్రభుత్వ పాఠశాలల్లో 2023- 24 విద్యా సంవత్సరానికి సంబంధించి సిబిఎస్ఇ సిలబస్‌ను ప్రభుత్వం అమలు చేస్తున్న నేపథ్యంలో విద్యా ప్రణాళికపై ఉపాధ్యాయులకు శనివారం సీబీఎస్ఈ ఓరియంటేషన్ శిక్షణ నిర్వహించినట్లు విద్యాశాఖ అధికారి పంపన లక్ష్మణ ప్రవీణ్ తెలిపారు.

ఆలయంలో ఎంఎల్ఎ గొల్లపల్లి పూజలు

యానాం పిల్లారాయస్వామి ఆలయంలో లంకా చంద్రరావు అధ్వర్యంలో శనివారం నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో పలు పూజలు నిర్వహించారు. ప్రజాపనుల శాఖ ఇఇ వీర సెల్వం, జెఇ నాగరాజు, జ్యోతిరాజు, సిఐ షణ్ముగం, దవులూరి శ్రీనివాస్ లయన్స్ క్లబ్ పిల్లారాయా అధ్యక్షులు పులవర్తి శ్రీను, చిక్కాల నరసింహమూర్తి, పండు సిద్దార్థ్ కుమార్, చెక్కల అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

నేడు లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ

ప్రజాశక్తి-కాజులూరు

గృహ నిర్మాణాలకు సంబంధించి ఆదివారం ఉదయం పట్టాలు పంపిణీ చేస్తామని తహశీల్దారు బి.సాయి సత్యనారాయణ తెలిపారు. శనివారం మండలంలోని శలపాక గ్రామంలో తహసిల్దార్ సత్యనారాయణ విలేకరులతో మాట్లాడారు. మండలంలోని 5 గ్రామాలకు సంబంధించి శలపాక గ్రామంలో మంత్రి వేణుగోపాలకృష్ణ లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేస్తారని అన్నారు. గొల్లపాలెం గ్రామానికి సంబంధించి 198, శలపాక గ్రామానికి సంబంధించి 141, తణుకువాడ గ్రామానికి సంబంధించి 34, మతకుమిల్లి గ్రామానికి సంబంధించి 29, బంధనపూడి గ్రామానికి సంబంధించి 53 మంది లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వేగేశ్వరరావు, రెవెన్యూ అధికారులు ఈశ్వరరావు, సత్తిబాబు, గణికమ్మ, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఇకపై నెలకో వార్డులో రచ్చబండ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఇకపై నెలకో వార్డులో 'రచ్చబండ' కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తానని ఎంపీ మార్గాని భరత్‌రామ్ తెలిపారు. శనివారం లలితానగర్ వినాయకుని గుడి వద్ద ఏర్పాటు చేసిన వైసిపి వార్డు కార్యాలయాన్ని వైసిపి నగర అధ్యక్షుడు అడపా శ్రీహరితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ భరత్ మాట్లాడుతూ నగరంలో ప్రతీ వార్డులో పార్టీ కార్యాలయాలను ఆయా వార్డు ఇన్‌ఛార్జుల ఆధ్వర్యంలో నిర్వహిస్తారని తెలిపారు. నగరంలో ప్రప్రథమంగా 37వ వార్డులో బాలాజీ రెడ్డి ఔదార్యంతో రెడ్డి సూరిబాబు, సుందర్‌సింగ్ ఆధ్వర్యంలో ఈ కార్యాలయం ఏర్పాటు కావడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో మార్గాని సురేష్, కాంతారాం పాటిల్, సంకిస భవానీ ప్రియ, ఎన్వీ శ్రీనివాస్, నక్కా నాగేష్, ప్రవీణ్ చౌదరి, మజ్జి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



చంద్రబాబు నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న మహేష్

మహేష్‌కు ప్రశంసాపత్రం

ప్రజాశక్తి-అయినవిల్లి

టిడిపి జాతీయ కార్యాలయంలో రాష్ట్రస్థాయి సోషల్ మీడియా అభినందన సభ జరిగింది. పార్టీజాతీయ అధ్యక్షులు మాజీ సిఎం నారా చంద్రబాబు నాయుడు విచ్చేసి సోషల్ మీడియాలో చురుకుగా పనిచేస్తూ, టిడిపి కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకెళ్తున్న వారికి పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో భాగంగా పి.గన్నవరం నియోజక వర్గం ఐటిడిపి అధ్యక్షులు అప్పారి మహేష్ ప్రశంసా పత్రం అందుకున్నారు. అప్పారి మహేష్‌కు పలువురు నాయకులు అభినందనలు తెలియజేశారు,

చోరీ గురైన సెల్‌ఫోన్ల రికవరీ



దొంగలించబడిన సెల్ ఫోన్లు తిరిగి అందజేస్తున్న జిల్లా ఎస్‌పి

ప్రజాశక్తి -అమలాపురం

చోరీకి గురైన, పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు 150 ఫోన్లు జిల్లా ఎస్‌పి యస్.శ్రీ ధర్ ఆయన కార్యాలయంలో శనివారం అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో మొబైల్ ఫోన్ల మిస్సింగ్ కేసులు ఎక్కువైనందున, పోగొట్టుకున్న మొబైల్స్ ను బాధితులకు అందజేసే నిమిత్తం, ప్రత్యేక బందాలను ఏర్పాటు చేసి, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, మొబైల్ ట్రాకింగ్ వ్యవస్థ ద్వారా మిస్సింగ్ మొబైల్ ఫోన్లను గుర్తించి రికవరీ చేయడం జరిగిందన్నారు. చాట్ బోట్ సేవలు ప్రారంభించి, మూడవ దశ లో రూ. 30,00,000 విలువ చేసే 150 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి శనివారం బాధితులకు వారి ఫోన్లను అందజేశామన్నారు. మొత్తంగా ఇప్పటివరకు 412 ఫోన్లను బాధితులకు అందజేశామన్నారు. తక్కువ వ్యవధిలోనే తిరిగి వారి ఫోన్ చేతికందడంతో బాధితులు ఆనందం వ్యక్తం చేస్తూ జిల్లా పోలీసు అధికారులకు, సిబ్బందికి కతజ్ఞతలు తెలిపారు. చాట్ బోట్ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని, ఫోన్ చోరీకి గురయినా, మిస్ అయిన వారు, ఈ వాట్సాప్ నంబర్ 8522913300 కు హాయ్ లేదా హెల్ప్ అని మెసేజీ పంపాలన్నారు. ఇది ప్రారంభమే అని ఈ విధానము ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుంది అని దీనిని ప్రజలు సద్వినియోగం పరచుకొని పోగొట్టుకున్న మొబైల్స్ ను పొందవచ్చన్నారు. ఎవరికైనా దొరికిన సెల్ ఫోన్ లను సొంతానికి వాడుకోవడం కాని, గుర్తు తెలియని వ్యక్తులు ద్వారా బిల్లులు లేని సెల్‌ఫోన్ లను కొనడం కాని చేయకూడదన్నారు. మీకు దొరికిన సెల్ ఫోన్లను దగ్గర లో ఉన్న పోలీసు స్టేషన్ కి అందజేయాలని జిల్లా ఎస్‌పి యస్. శ్రీధర్ తెలియజేశారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్‌పి యస్. ఖాదర్ బాషా ఆధ్వర్యములో సెల్ ట్రాకింగ్ టీమ్ అయిన ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డి. గోవిందరావు, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె.రజని కుమార్ , యస్ఐలు జి.నరేష్, జె. భానుప్రసాద్, సంపత్ కుమార్, ఫణి మోహన్, ఎఎస్ఐ బాలకృష్ణ, హెడ్ కానిస్టేబుల్స్ తదితరులను ఎస్‌పి అభినందించినారు.

గణపతిరావుకు పలువురి పరామర్శ

ప్రజాశక్తి-అమలాపురం



గణపతిరావును పరామర్శిస్తున్న దృశ్యం

భార్యావియాగంతో బాధపడుతున్న వన్నె చింతలపూడి కి చెందిన కుంచే గణపతిరావు ను అమలాపురం నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు, గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు శనివారం పరామర్శించారు. గణపతిరావు భార్య అమ్మాజీ ఇటీవల ఆకస్మికంగా మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యులను రమణారావు, సర్పంచ్ నక్కా కృష్ణ తదితరులు పరామర్శించారు.

దళిత నాయకుని కుటుంబానికి..

ఉప్పలగుప్తం ఇటీవల అనారోగ్యంతో ఉప్పలగుప్తం పంచాయతీ కామరాజుపేటకు చెందిన దళిత నాయకుడు తాళ్ల శత్రుఘ్నుడు మతి చెందారు.ఆ కుటుంబాన్ని శనివారం అమలాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్ ఛార్జ్ శెట్టిబత్తుల రాజబాబు, నాయకులు పరామర్శించారు. శత్రుఘ్నుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలిపారు. పరామర్శించిన వారిలో ఎంపిటిసి సభ్యులు తాళ్ల లక్ష్మీనరసాయమ్మ, పార్టీ నాయకులు చిక్కం భీముడు, చిక్కాల సతీష్, ఆకుల బుజ్జి, తాళ్ల రవి, .

లక్ష్మికి ఎంఎల్ఎ పొన్నాడ పరామర్శ

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్ళరేవు మాజీ ఎంపిటిసి గంజా సూరిబాబు సతీమణి గంజా లక్ష్మిని ఎంఎల్ఎ పొన్నాడ సతీష్ కుమార్ శనివారం పరామర్శించారు. ఏడాదికాలంగా లక్ష్మి అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్ద చికిత్స పొందుతున్నారు. ఎంఎల్ఎ వెంట ఎఎంసి చైర్మన్ కుడుపూడి శివన్నారాయణ, పార్టీ మండల అధ్యక్షుడు కాద గోవింద్ కుమార్, రేవు మల్లీశ్వరి, ఆకుల వెంకన్న, బొంతు మోహన్, చలపతి, లక్ష్మీనారాయణ, భూసారపు పద్మారావు, బొంతు శ్రీను, కొల్లు శ్రీను, పండు పాల్గొన్నారు.

వల్లభస్వామికి రూ.3.15 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం



ఆలయం వద్ద అన్నదానం చేస్తున్న దృశ్యం

మండలంలోని తిరుపతి గ్రామంలోని శంగార వల్లభ స్వామి ఆలయానికి శనివారం వివిధ టిక్కెట్ల ద్వారా రూ.2,36,540, అన్నదానం విరాళాల ద్వారా రూ.64,441, కేశఖండన ద్వారా రూ.14,950 ఆదాయం సమకూరిందని ఆలయ ఇఒ పులి నారాయణమూర్తి తెలిపారు. యాత్రికులకు ఉదయం పులిహోర ప్రసాదం, వేసవిని దష్టిలో పెట్టుకుని మజ్జిగ పంపిణీ, మధ్యాహ్నం మహా అన్నదానం నిర్వహించామన్నారు. ప్రజా ప్రతినిధులు కుంచే బుచ్చిరాజు, కర్రి జగదీష్, సిబ్బంది కష్ణ, సత్యనారాయణ, స్వచ్ఛంద సేవకులు అంజనీకుమార్, గ్రామ ప్రజలు యాత్రికులకు సహాయ సహకారాలు అందించారన్నారు.

వారాహి యాత్ర విజయవంతానికి పిలుపు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం



వారాహి యాత్ర పోస్టర్‌ను విడుదల చేసిన రాజబాబు

అమలాపురంలో ఈనెల 21న జరిగే వారాహి యాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్ ఛార్జ్ శెట్టిబత్తుల రాజబాబు కోరారు. కూనవరంలో శనివారం వారాహి యాత్ర పోస్టర్‌ను రాజబాబు ఆవిష్కరించారు. వారాహి యాత్ర లో భాగంగా ఆరోజు అమలాపురంలో నిర్వహించే బహిరంగ సభకు అధిక సంఖ్యలో ప్రజలు తరలిరావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జనసేన నాయకులు ఆకుల బుజ్జి, సాకా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

కరెంట్ కోతలతో ఇబ్బందులు

ప్రజాశక్తి-రామచంద్రపురం



మాట్లాడుతున్న రెడ్డి సుబ్రహ్మణ్యం

వైసిపి పాలనలో విద్యుత్ లోటుతో, కరెంటు కోతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారని టిడిపి ఇంచార్జి రెడ్డి సుబ్రహ్మణ్యం విమర్శించారు. ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ వైసిపి అధికారం లోకి వచ్చిన తర్వాత 2022లో రైతులు మొదట 'సారిగా పవర్ హాలిడే ప్రకటించారన్నారు. కరెంటు కోతలతో రైతులు, ప్రజలు ఇబ్బందిప డుతున్నారని, తక్కువ వోల్టేజ్ కారణంగా చేనేత కార్మికులు, ఆక్వారైతులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారని అన్నారు. రైతులకు 9 గంటలు ఉచిత విద్యుత్ ఇస్తానని చెప్పిన జగన్ ఇచ్చిన హామీ అమలు చేయడంలో విఫలమయ్యారని రెడ్డి సుబ్రహ్మణ్యం ఆగ్రహం వ్యక్తం చేశారు. వైపిపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటికీ ఏడు సార్లు చార్జీలు పెంచారని గుర్తు చేశారు. అదనపు లోడ్ చార్జెస్ పేరుతో వినియోగదారులపై రూ.2 వేల నుంచి రూ.5వేలు వసూలు చేస్తోందన్నారు. అన్ని రంగాల్లో వైఫల్యం చెందిన వైసిపి ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో గుణపాఠం చెప్పి టిడిపిని రాష్ట్ర అభివద్ధి కోసం గెలిపించాలని రెడ్డి సుబ్రహ్మణ్యం విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గరికపాటి సూర్యనారాయణ మూర్తి, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ మేడిశెట్టిసూర్యనారాయణ, పంపనశ్రీనివాసు, కొసనా శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా పారిశుధ్యం : ఎంఎల్ఎ

ప్రజాశక్తి- పెద్దాపురం

పెద్దాపురం నియోజకవర్గ పరిధిలో పెద్దాపురం, సామర్లకోట రెండు పట్టణాలు, రెండు మండలాల పరిధిలో గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ అధ్వానంగా తయారయ్యిందని ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. శనివారం స్థానిక సుధా కాలనీలోని టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సమస్యలను అధికారుల దష్టికి తీసుకువెళ్లినా పట్టించుకున్న వారు లేరన్నారు. ప్రజల ఆహ్లాదం కోసం పెద్దాపురం పట్టణంలో శతాబ్ది పార్కు నిర్మించామని, సెలవు రోజుల్లో సుమారు పదివేల మంది పార్కును సందర్శించి కుటుంబ సభ్యులు, పిల్లలతో ఆనందంగా గడిపే వారన్నారు. అటువంటి ఆహ్లాదకరమైన పార్కును నిర్వహించలేక తాళాలు వేయడం దురదష్టకరమన్నారు. ఈ సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రంది సత్యనారాయణ, తూతిక రాజు, టిడిపి మండల అధ్యక్షులు కొత్తెం వెంకట శ్రీనివాసరావు(కోటి), కందుల విశ్వేశ్వరరావు, నూనె రామారావు పాల్గొన్నారు.

మహారాజశ్రీ పెద్దాపురం 7వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి వారి కోర్టులో

G.O.P.No. 30/2023

బిట్వీన్:

రాసూరి సంతోషి ...పిటీషనరు
(In the matter of Minor R.Ganga, R.Swapna, D/o. R.Ganesh, D.No. 16-11-44/1, Nuvvulagunta Veedhi, Peddapuram)

AND

నిల్ ...రెస్పాండెంటు

పై నెంబరులో తెలిపిన పిటీషనరు కుమార్తెలు అయిన రాసూరి గంగ (15 సం॥లు) రాసూరి స్వప్న (13 సం॥లు) మైనర్లు అయినందున పిటీషనరుకి ఈ క్రింది తెలిపిన షెడ్యూలు దాఖలా ఆస్థిని ఈమె కుమార్తెలు చదువులు తదితర ఖర్చుల నిమిత్తం అమ్ముటకు పర్మిషను ఇప్పించవలసినదిగా పై పిటీషనరు ఈ ఒరిజినల్ పిటీషనను పై కోర్టులో దాఖలు చేయడమైనది. సదరు విషయమై ఎవరికైననూ ఎటువంటి అభ్యంతరములు ఉన్న ఎడల **ది.14-06-2023 సం॥రం తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి వారి యొక్క ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను.** లేని ఎడల పరోక్షమున తీర్మానించబడునని ఈ ప్రకటన ద్వారా శ్రీ కోర్టు వారి ఆర్డరుతో తెలియజేయడమైనది.

SCHEDULE

Kakinada District, Peddapuram Mandal, Peddapuram Municipality, Peddapuram Sub-Registrar, Peddapuram Village, Old Ward No. 15, New Ward No. 14, T.S.No. 4-5-543 in Old D.No. 16-11-43, New D.No. 16-10-44, Old Assessment No. 4085, New Assessment No. 790, RCC Daba House Situated with Following Boundaries:
East: 27.6" Tamadapu Sanyasi Rao Gari House and Site. ***South:*** 37.6" Way. ***West:*** 34.0" Old Government Hall. ***North:*** 38.6" Sivakti Yesu Prakash Wall.
Total Extent 130.0 Sq. Yards (3 Shares, 1/3 Share t Rasuri Ganesh. The above boundaries 130 Sq. Yards r all easymentary rights usual rights etc.,

సకురు దుర్గారావు
అడ్వకేట్, డో.నెం.9-7-2,
శ్రీ మారుతి రైస్ మిల్లు ఎదుట వీధి,
కొత్తపేట, పెద్దాపురం.
సెల్: 99490 91423

మహారాజశ్రీ 2వ అడిషినల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు రాజమహేంద్రవరం
I.A.No. 603/2022, I.A.No. 604/2022, I.A.No. 605/2022, O.S.No. 32/2020

బిట్వీన్:

కోటిపల్లి దేవి చందన్ ...వాది
అండ్
1) పువ్వల కన్నా
2) పువ్వల వెంకట పార్థసారధిరావు
3) ధారా సోనా
4) పువ్వల వాసవీ కన్యకా పరమేశ్వరి
5) పువ్వల లోహిత ...ప్రతివాదులు

పై నెంబరు దావాలో రెండవ ప్రతివాది /పువ్వల వెంకట పార్థసారధి రావు మరణించిన కారణంగా వారి వారసులు అయిన పువ్వల వాసవీ కన్యకా పరమేశ్వరి మరియు పువ్వల లోహిత ప్రతివాదులుగా చేర్చుటకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది.19-06-2023 సం॥రం తేదీ ఉదయం గం॥ 10:30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై తెలిపిన ఐ.ఎ.లు /పిటీషనులులో మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను.** లేని ఎడల సదరు ఐ.ఎ.లు /పిటీషనులులో మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

కోడూరి ఆంజనేయులు
పి.లావణ్య
రాజమండ్రి, వాది తరుపు అద్వకేట్స్,
10-6-23. రాజమహేంద్రవరం.

In the Honourable Court of the Principal Senior Civil Judge, Kakinada
S.O.P. No. 10/2023

Between:

1. Yarlagadda Veera Raghavamma, W/o. (late) Ramarao, House wife, R/o. D.No. 16-4-87, Balusuvari Street, Samalkot, Samalkot Mandal, Kakinada District.
2. Yarlagadda Satyanarayana, S/o. (late) Ramarao, Doctor, R/o. D.No. 16-4-87, Balusuvari Street, Samalkot, Samalkot Mandal, Kakinada District.
3. Kantipudi Jayalakshmi, W/o. Kantipudi Krishna Rao, House wife, R/o. D.No. 604, Block-I, Krishna Apartment, 13 Ali Askar Road, Vasantha Nagar, Bangalore North, Now came down to Samalkot. ...Petitioners

AND

Coromandel International Limited, Represented by its Managing Director, Secunderabad. Regd. Office: Coromandel House, D.No. 1-2-10, Sardar Patel Road, Secunderabad - 500003, Telangana State. ...Respondent

పై నెంబరు పిటిషన్‌లో పిటిషనర్స్ పై నెంబరు కోర్టులో Yarlagadda Ramarao గారు చనిపోయినందున అతని యొక్క Coromandel International Limited, Represented by its Managing Director, Secunderabad (కంపెనీ)లో(600 Shares worth of Rs. 946/- each (Rupee One only) Distinctive No: 0009656735 - 0009657334. In the name of (late) Yarlagadda Rama Rao in Coromandel International Limited, Secunderabad గార్కి సంబంధించిన Shares ఉండియున్నవి. ఈ Shares తీసుకొనుటకుగాను పై నెంబరు పిటిషన్‌లో Yarlagadda Satyanarayana, 2వ పిటిషనరుకు ఇప్పించవలసినదిగా పై నెంబరు కోర్టులో పిటిషనర్లు సక్సేషన్ సర్టిఫికెట్ ఇప్పించవలసిందిగా పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో ఎవరికైనను ఏవిధమైన అభ్యంతరములు ఉన్నచో **ది. 23-6-2023వ తేదీన పై నెంబరు కోర్టులో ఉదయం గం॥ 10.30 ని॥లకు హాజరై** మీయొక్క ఆక్షేపణలు తెలియజేసుకొనవలసిందిగా యావన్మందికి తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
ఎస్.ఆర్.వై.అనురాధ
పి.మంజుల, అద్వకేట్స్
కాకినాడ, సెల్: 9848226005
8121490218